
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:9(2), September 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


# శ్రీహర్షుని "నైషధచరితం": సంస్కృత మహాకావ్య సంప్రదాయంలో ఒక అలంకారికత


Dr. Akkanapally Venkatram Reddy

Assistant Professor

VCIWU, Hyderabad.

Email: ramuavr@gmail.com

Ph: +919700206444

Dr. Sushma Dharma

Degree Lecturer

TTWRDC(W), Jangaon

Email: sushmavenkatramreddy@gmail.com

Ph: +919985023931


## 1. ఉపోద్ఘాతం:

శ్రీహర్షుడు "నైషధ చరితం" అన్న మహాకావ్యాన్ని రచించి సంస్కృత సాహిత్య చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించాడు. ఇది 22 సర్గల మహాకావ్యం "కాశ్మీరైర్మహితే..." అనే ఉక్తి ఆధారంగా ఇతడు కాశ్మీర పండితుడు అంటారు. క్రీ. శ. 1139-1195 మధ్య కాలానికి చెందిన ఈ మహాకవి రచన, నైషధాన్ని తెలుగులో శ్రీనాథమహాకవి శృంగార నైషధం అన్న పేరుతో అనువాదం చేసాడు. ఈ పాఠంలో మనం శ్రీహర్షుని రచనలు, అందులో నైషధప్రాశస్తం, కథాగమనం, కావ్యంలోని శైలి, ఆలంకారిత ఇతర ప్రత్యేక అంశాలను తెలుసుకుంటాం.


## కీలక పదాలు:

శ్రీహర్షుడు, నైషధచరితం, నలదమయంతి, పంచమహాకావ్యాలు, శ్లేషాలంకారం, శృంగార రసం, అద్వైత వేదాంతం


## 2. శ్రీహర్షుని జీవితం, వ్యక్తిత్వం & పాండిత్యం:

శ్రీహర్షుడు 12వ శతాబ్దానికి చెందిన సంస్కృత కవి, తత్వవేత్త, భాషాశాస్త్ర పండితుడు. ఇతని తల్లిదండ్రులు శ్రీహీరుడు, మామల్లదేవి. మామల్లదేవి మంచి విదుషీమణి. శ్రీహర్షుడికి శివచింతామణి అనే మంత్రాన్ని ఉపదేశించింది. చింతామణి జపాన్ని చేయగా శ్రీహర్షుడికి మంత్రసిద్ధి కలిగింది అని ఐతిహ్యం. శ్రీహర్షుడు చాలా గొప్ప పాండిత్యం కలవాడు. న్యాయ, వేదాంత, మీమాంస, వ్యాకరణం, అలంకార శాస్త్రం ఇవన్నీ అతనికి కరతలామలకం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:9(2), September 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

సాధారణంగా క్రీ.శ. 1139–1195 మధ్య కాలంలో జీవించాడని పండితులు అంగీకరించారు. జయచంద్రుడు (కన్నౌజ్ రాజు) కాలం క్రీ.శ. 1170–1194. శ్రీహర్షుడు అతని ఆస్థాన కవి. కొందరు పరిశోధకులు అతన్ని కొద్దిగా ముందు కాలానికి (విజయచంద్రుని కాలం) చెందినవాడిగా భావిస్తారు. నైషధచరితంలోని కొన్ని ప్రస్తావనలు, తాత్త్విక చర్చలు ఆ కాలపు బౌద్ధ, జైన, న్యాయ తాత్త్విక వాదాలు కనిస్తాయి. దీనివల్ల 12వ శతాబ్దం ఇతని కాలంగా చెప్పాలి.

శ్రీహర్షుని రచనలలో నైషధచరితం, మహాకావ్యం, 22 సర్గలు కలది. ఇందులో నల-దమయంతి కథ ఉన్నది. ఇది అతని అత్యంత ప్రసిద్ధ రచన. రెండవది ఖండనఖండఖాద్యం, తాత్త్విక గ్రంథం (న్యాయ విమర్శ), న్యాయ దర్శనాన్ని తీవ్రంగా ఖండించిన గ్రంథం. అద్వైత వేదాంత దృష్టితో రాయబడింది. ఇది చాలా కఠినమైన, పాండిత్యపూర్ణమైన రచన. ఇవికాక కొన్ని సంప్రదాయాలలో అతను స్థైర్యవిచారణ, విజయప్రశస్తి, శివశక్తిసిద్ధి, గౌడోర్వీశప్రశస్తి, ఛిందిప్రశస్తి నవ సాహసాంకచరిత్ర, అర్ణవవర్ణనం వంటి రచనలు చేశాడని చెబుతారు. కానీ ఇవి ప్రస్తుతం అలభ్యం లేదా అతనివేనా అన్నది నిశ్చయంగా చెప్పలేం.

నిషధ దేశాన్ని పరిపాలించే నలుడు రూపం, గుణం, పరాక్రమం, ధర్మనిష్ఠ, అశ్వవిద్య, సంగీతం, శాస్త్ర పాండిత్యం అన్నింటిలోనూ అసమానుడు. అతని కీర్తి దశదిశలా వ్యాపించింది. ఒకరోజు నలుడు తన ఉద్యానవనంలో తిరుగుతుండగా ఒక అందమైనహంసను చూసి పట్టుకున్నాడు. హంస రక్షించమని ప్రాధేయపడింది. నలుడు దయతో విడిచిపెట్టాడు. కృతజ్ఞతతో హంస నలునితో "విదర్భ రాజు భీముని కుమార్తె దమయంతి అసమాన సౌందర్యవతి. నీ గుణాలు ఆమెకు చెప్పి, ఆమె అందాన్ని నీకు వివరిస్తాను". తరువాత హంస దమయంతి వద్దకు వెళ్లి నలుని రూపు-గుణాలను అత్యంత ఆకర్షణీయంగా వర్ణిస్తుంది. దమయంతి మనస్సు నలుని మీద నిలిచింది. అలాగే నలుడు కూడా దమయంతి అందాన్ని విని ప్రేమలో పడతాడు.

శ్రీహర్షుడు "అద్వైత వేదాంతి". ఖండనఖండఖాద్యంలో ఇది స్పష్టం. నైషధచరితంలో కూడా తాత్త్విక చర్చలు (ముఖ్యంగా 17వ సర్గలో దమయంతి స్వయంవర సందర్భంలో) చాలా లోతుగా ఉన్నాయి. శ్రీహర్షుని భాష అత్యంత గంభీరం, శ్లేషభరితం, అలంకార సమృద్ధం. దీనివల్ల "శ్రీహర్షుని కావ్యం చదవడం అంటే సముద్రంలో మునగడం లాంటిది" అని పండితులు అంటారు. శ్రీహర్షుడు కవిత్వంతో పాటు తర్కం, వేదాంతం రెండింటిలోనూ సమాన ప్రావీణ్యం కలిగిన అరుదైన కవి.

శ్రీహర్షుడు 12వ శతాబ్దపు ఉత్తర భారతదేశపు పాండిత్య సంస్కృతికి ప్రతీక. ఆ కాలంలోనే కన్నౌజ్ గొప్ప విద్యా కేంద్రంగా ఉండేది. అతని రచనలు తరువాతి శతాబ్దాల పండితులపై (ముఖ్యంగా అద్వైత వేదాంతులు, అలంకారికులు) గొప్ప ప్రభావం చూపాయి. శ్రీహర్షుడు కేవలం నైషధచరిత కర్త మాత్రమే కాదు. అతను 12వ శతాబ్దపు అత్యున్నత పాండిత్య ప్రతిభకు ప్రతీక. కవిగా, తాత్త్వికుడిగా రెండు రంగాలలోనూ శిఖరాగ్రాన్ని అందుకున్న మహాకవి.

**3. కావ్య పరిచయం**:

విజయచంద్ర కుమారుడు జయచంద్ర పాలనలో శ్రీహర్షుడు సంస్కృతంలో ఈ నైషధ చరిత కావ్యాన్ని రాశాడు. ఆ కావ్యం మొదటిసారిగా శ్రీహర్షుడి తల్లి మామల్లదేవి చదివింది. చదవడానికి ఇది చాలా కష్టంగా ఉందని, మళ్ళీ రాయమని చెప్పింది. తల్లిమాట మేరకు రెండోసారి రాయగా, అది కూడా అలాగే ఉండడంతో మూడోసారి రాసినపుడు నలదమయంతుల కథతో అద్భుతమైన కావ్యం

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:9(2), September 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

రూపుదిద్దుకుంది. నైషాధ చరితలో శృంగార ఇతివృత్తాలు ఉన్నాయి, కానీ 15వ శతాబ్దపు జైన పండితుడు న్యాయచంద్రసూరి ప్రకారం, శ్రీహర్షుడు నిజానికి బ్రహ్మచారి, అతను "తన జ్ఞానేంద్రియాలను జయించాడు" అని సూరి పేర్కొన్నాడు.

వ్యాసభారతంలోని నలదమయంతి ఇతివృత్తం ఆధారంగా శ్రీహర్షుడు మంత్రయోగవేదాంత శాస్త్రాల రహస్య పీఠికగా దీనిని రచించాడని స్వర్ణహంసలో కవి గుంటూరు శేషేంద్ర శర్మ పేర్కొన్నాడు. దీనిని శృంగార నైషధం పేరుతో కవిసార్వభౌమ బిరుదాంకితుడు శ్రీనాథుడు తెలుగులోకి అనువదించాడు. శ్రీహర్షుడు తన తరువాతి జీవితాన్ని గంగా నది ఒడ్డున సన్యాసిగా ప్రశాంతంగా గడిపాడు. కావ్యం మొత్తం నల-దమయంతి కథను ఆధారంగా చేసుకుని, శ్రీహర్షుడు అత్యంత విస్తృతంగా, అలంకార భరితంగా, తాత్త్వికంగా నిర్మించాడు. ప్రతి సర్గకు ప్రత్యేకమైన విషయం, చందస్సు, రసప్రాధాన్యం ఉండడం ఒక విశేషం.

### 4. కథా సంగ్రహం (1-5 సర్గలు):

శ్రీహర్షుడు కనౌజును పాలించిన జయచంద్రుని ఆస్థానకవి. జయచంద్రుని కూతురు, అతడికి శత్రువు అయిన పృథ్వీరాజ్ చౌహాన్ స్వయంవరంలో అతడు రాకపోయినా, అతడి చిత్రానికి వరమాలవేసి వరించింది. ఈ వృతాంతాన్ని ప్రేరణగా తీసుకుని నలదమయంతుల కథను ఇతివృత్తంగా నైషధ చరిత్రాన్ని శ్రీహర్ష మహాకవి రచించాడు అని కొందరు విమర్శకుల ఊహ.

ఈ కావ్యంలో 22 సర్గలు వున్నవి. నాయకుడు నలుని వర్ణన, నలుని విహారం, హంసను నలుడు పట్టుకొనుట, దాని అభ్యర్థనతో విడుచుట, హంస దమయంతి వద్దకుపోవుట, దమయంతికి చిక్కుట, ఏకాంతంలో దమయంతుకినలుని గురించి చెప్పుట, దమయంతుకి నలునిపై అనురాగం, విరహం, భీముడు దమయంతి స్వయంవరం ప్రకటించడం, ఇంద్ర, వరుణ-అగ్ని-యములు ఈ స్వయంవరానికి బయలుదేరుట, నలునికి తిరస్కరణీవిద్య ఇచ్చి దూతగా పంపడం, నలుని దౌత్యం, స్వయంవరవర్ణన, దిక్పాలకులు నలునిరూపంలో అతడి పక్కన కూర్చోవడం, సరస్వతీదేవి రాజులను వర్ణించి చెప్పుట, అయిదుగురు నలులను సరస్వతి చమత్కారంగా వర్ణించడం, దేవతల అనుగ్రహంతో దమయంతి నలుని వివరించడం, వివాహవర్ణన, విందు వర్ణన, కలి విజృంభణ, నలదమయంతి విహార జీవనం మొదలైన ఘట్టాలు వున్నాయి. ఈ కథ మహాభారతం మరియు సోమదేవుని కథాసరిత్సాగరంలో ఉన్నది. నలదమయంతుల వివాహం వరకు ఉన్న కథను శ్రీహర్షుడు శృంగారమయమైన కావ్యంగా రచించాడు. ఈ కావ్య పఠనం ద్వారా మనం ఒక మహాకావ్య పఠనం ద్వారా లభించే ఆనందాన్ని పొందవచ్చు.. అలాగే సంస్కృత సాహిత్యంలో నైషధ కావ్యానికి ఉన్న ప్రశస్తిని తెలుసుకోవచ్చు.. ఈ కావ్యం సరస హృదయులైన పండితుల కొరకు వ్రాయబడింది.

### 4.1. స్వయంవరం (6–9 సర్గలు):

దమయంతి నలుని పట్ల గాఢమైన ప్రేమతో ఉండటం తెలుసుకున్న తర్వాత, ఆమె తండ్రి భీమ మహారాజు స్వయంవరం ప్రకటిస్తాడు. విదర్భ రాజధాని కుండినపురంలో భారీ ఏర్పాట్లు జరుగుతాయి. అనేక దేశాల రాజులు స్వయంవరానికి వస్తారు. వారి రాక, సైన్యాల వైభవం, నగర వర్ణన ఇవన్నీ శ్రీహర్షుడు అత్యంత వివరంగా వర్ణించాడు. సభా మందిరం, రాజుల అధిష్ఠానాలు, స్త్రీల కుతూహలం అన్నీ చక్కగా చిత్రీకరించబడ్డాయి. ఇంతలో ఇంద్రుడు, అగ్ని, వరుణుడు,

యముడు ఈ నలుగురు దేవతలు కూడా దమయంతిని కోరుకుని స్వయంవరానికి వస్తారు. వారు నలుని రూపంలోనే ప్రవేశిస్తారు. ఫలితంగా సభలో ఐదుగురు నలులు కనిపిస్తారు. దమయంతి తీవ్ర గందరగోళానికి గురవుతుంది. ఎవరు అసలు నలుడో గుర్తించలేక తొలుత కలవరపడుతుంది. ఆమె మనస్సులో తీవ్ర సంఘర్షణ జరుగుతుంది. చివరకు ఆమె మనస్సులోని భక్తి, ధర్మం, నలుని పట్ల గాఢమైన అనురాగం కారణంగా దేవతలు కరుణించి తమ నిజరూపాలను చూపిస్తారు. దమయంతి అసలు నలుని గుర్తించి, అతని మెడలో మాలవేసి వరించింది. తరువాత వివాహం వైభవంగా జరుగుతుంది. దేవతలు నల-దమయంతులను ఆశీర్వదించి వెళ్లిపోతారు. ఈ భాగంలో శ్రీహర్షుడు శృంగారం, అద్భుతం, సభా వర్ణన, మనోవైజ్ఞానికసంఘర్షణ అన్నింటినీ అత్యంత నైపుణ్యంతో నిర్వహించాడు.

### 4.2. కలి ప్రవేశం (10–12 సర్గలు):

నల-దమయంతులు కొంతకాలం ఆనందంగా జీవిస్తారు. వారికి కుమారులు కలుగుతారు. స్వయంవరంలో దమయంతి తనను వరించకపోవడం వల్ల ఈ సమయంలో కలిపురుషుడు నలుని మీద కోపంతో ఉంటాడు. అతను అవకాశం కోసం ఎదురు చూస్తుంటాడు. ఒకసారి నలుడు అశుచిగా ఉన్న క్షణంలో కలి అతని మనస్సులో ప్రవేశిస్తాడు. కలి ప్రభావంతో నలుడు తన సోదరుడు పుష్కరునితో జూదం ఆడతాడు. జూదంలో నలుడు రాజ్యం, సంపద, అన్నీ కోల్పోతాడు. పుష్కరుడు రాజ్యాన్ని ఆక్రమిస్తాడు. నల-దమయంతులు రాజ్యం విడిచి అడవికి వెళ్తారు.

### 4.3. వియోగం (13–16 సర్గలు):

వివాహానంతరం నల-దమయంతులు సుఖంగా ఉంటుండగా, కలినలుని మనస్సులో ప్రవేశించాడు. కలి ప్రభావంతో నలుడు తన సోదరుడు పుష్కరునితో జూదం ఆడి రాజ్యం, సంపద, అన్నీ కోల్పోతాడు. ఇద్దరూ రాజ్యం విడిచి అడవికి వెళ్తారు. అడవిలో కష్టాలు మొదలవుతాయి. ఒక రాత్రి దమయంతి అలసటతో నిద్రపోతుంది. నలుడు తన దుస్థితిని తలచుకుని, తన భార్యను ఇంకా కష్టపెట్టడం ఇష్టం లేక, ఆమెను నిద్రలోనే విడిచిపెట్టి వెళ్లిపోతాడు. వెళ్లేముందు అతని మనస్సులో తీవ్ర సంఘర్షణ జరుగుతుంది. భార్య పట్ల ప్రేమ, తన అశక్తత, ధర్మం అన్నీ కలిసి అతన్ని బాధిస్తాయి.

తెల్లవారిన తర్వాత దమయంతి మేల్కొని భర్త కనిపించకపోవడంతో పరితపిస్తుంది. ఏకాకిగా ఆమె అడవిలో తిరుగుతూ అనేక కష్టాలు అనుభవిస్తుంది. ఆకలి, దాహం, భయం, విరహ వేదన అన్నీ ఆమెను బాధిస్తాయి. ఆమె ఒక వేటగాడు ఆమెను పట్టుకోబోయినా, ఆమె శాపంతో అతను చనిపోతాడు. చివరకు దమయంతి ఛేది రాజ్యం చేరుకుని, రాణి వద్ద ఆశ్రయం పొందుతుంది.

ఇక్కడ నలుడు కూడా తీవ్ర కష్టాలు పడుతుంటాడు. ఒకనాడు అతను అగ్నిలో చిక్కుకున్నకర్కోటకున్ని రక్షిస్తాడు. కర్కోటకుడు కృతజ్ఞతగా నలుని శరీరంపై విషాన్ని ప్రయోగించి, అతని రూపాన్ని వికృతంగా మార్చివేస్తాడు. ఆ తరువాత నలుడు బాహుకుడు అనే పేరుతో రుతుపర్ణ మహారాజు వద్ద రథసారథిగా చేరతాడు. ఈ భాగం నైషధచరితంలో కరుణ రసానికి పరాకాష్ఠ. వియోగ వేదన, మనోవేదన, ఏకాకితనం గురించి ఇందులో వివరించడం జరిగింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:9(2), September 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**4.4. రాజ్యప్రాప్తి (17–22 సర్గలు):**

దమయంతి ఛేది రాజ్యంలో ఉండగా, తన భర్తను వెతకడానికి ఒక మార్గం ఎన్నుకున్నది. ఆమె తన రెండవ స్వయంవరం ప్రకటిస్తుంది. ఈ వార్త రుతుపర్ణ మహారాజుకు తెలిసి, అతను స్వయంవరానికి బాహుకుడిగా వున్నా నలుడు, అతని రథసారథిగా వెళ్తాడు. మార్గమధ్యలో రుతుపర్ణుడు నలుని అసాధారణ అశ్వవిద్యను, గణిత జ్ఞానాన్ని చూసి ఆశ్చర్యపోతాడు. నలుడు అతనికి అశ్వవిద్యను నేర్పుతాడు. రుతుపర్ణుడు బదులుగా అక్షవిద్యను నేర్పుతాడు. అక్షలు అంటే పాచికలు. దీనితో నలుని మనస్సు నుండి కలి ప్రభావం తొలగిపోవడం ప్రారంభమవుతుంది. స్వయంవర సభలో దమయంతి బాహుకుని ప్రవర్తనను నిశితంగా గమనిస్తుంది. రథ నైపుణ్యం, మనోధైర్యం మొదలైన అనేక పరీక్షలు పెడుతుంది. చివరకు నలుని నిజరూపం వెల్లడవుతుంది.

కర్కోటకుని వరం ప్రకారం నలుడు తన అసలు సుందర రూపాన్ని పొందుతాడు. దమయంతి ఆనందంతో అతన్ని కలుసుకుంటుంది. ఇద్దరూ విరహ వేదన తర్వాత మళ్లీ ఏకమవుతారు. ఇదిసంయోగ శృంగారం. తర్వాత నలుడు పుష్కరునితో మళ్లీ జూదం ఆడి రాజ్యాన్ని గెలుచుకుంటాడు. కలి పూర్తిగా నిష్క్రమిస్తాడు. నల-దమయంతులు తిరిగి రాజ్యంలో సుఖంగా, ధర్మంగా పాలన చేస్తారు.

**5. పాత్ర చిత్రణ:**

నైషధచరితంలో శ్రీహర్షుడు పాత్రలను కేవలం కథా గమనానికి మాత్రమే ఉపయోగించుకోలేదు. వాటిద్వారా ప్రతి పాత్రకు మనోవైజ్ఞానిక లోతు, గుణవైచిత్రి, తాత్త్వీక నేపథ్యం ఇచ్చాడు.

**1. నలుడు:**

నలుడు నైషధచరితానికి నాయకుడు. శ్రీహర్షుడు అతన్ని ఆదర్శ పురుషుడిగా, అదే సమయంలో మానవీయ బలహీనతలు కలిగినవాడిగా చిత్రీకరించాడు.

*నిపీయ యస్య క్షితిరక్షిణః కథాం*

*తథాద్రియన్తే న బుధాః సుధామపి ।*

*నలః సితచ్ఛత్రితకీర్తిమణ్డలః*

*స రాశిరాసీన్మహసాం మహోజ్జ్వలః ॥*

భూమిని రక్షించే నలుని కథను పూర్తిగా త్రాగిన తర్వాత పండితులు అమృతాన్ని కూడా కోరుకొనరు. తన కీర్తి మండలాన్ని తెల్లని ఛత్రంలా ధరించిన నలుడు తేజస్సు యొక్క మహాపుష్పం లాంటివాడు.

*స్మరోపతప్తోఽపి భృశం న స ప్రభు-*

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:9(2), September 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

*ర్వైదర్భరాజం తనయామయాచత ।*

*త్యజన్త్యసూన్ శర్మ చ మానినో వరం*

*త్యజన్తి న త్వేకమయాచితవ్రతమ్ ॥*

కామవేదనతో ఎంతగా తపించినా నలుడు విదర్భరాజు భీముని దగ్గర దమయంతిని అడగలేదు. ఆత్మ గౌరవం కలవారు ప్రాణాలను, సుఖాలను కూడా వదులుతారు గాని, "అడగకుండా కోరుకునేది కాదు" అనే వ్రతాన్ని మాత్రం వదలరు అంటూ శ్రీహర్ష మహాకవి ఈ శ్లోకం లో నలుడి ద్వారా మనకు స్వాభిమానాన్ని వదులుకోరాదు అనే ధర్మాన్ని నీతిగా చెప్పాడు.

*తదోజసస్తద్యశసః స్థితావిమౌ*

*వృథేతి చిత్తే కురుతే యదా యదా ।*

*తనోతి భానోః పరివేషకైతవాత్*

*తదా విధిః కుణ్డలనాం విధోరపి ॥*

నలుని తేజస్సు, యశస్సు ఉన్నప్పుడు సూర్యుడు, చంద్రుడు ఉండటం వ్యర్థమని విధాత భావిస్తాడు. అందుకే సూర్యునికి పరివేషం (వలయం) ఏర్పరచి, చంద్రునికి కూడా కుండలాలు (కళంకాలు) పెట్టి వారిని కూడా అలంకరిస్తాడు. అంత గొప్ప లక్షణాలు కల కథానాయకుడు నలుడు. ఇక ఇతని గుణగణాలలో: రూపు, గుణం, పరాక్రమం, ధర్మనిష్ఠ అన్నింటిలోనూ ఉత్తముడు. అశ్వవిద్యలో అసమానుడు. శాస్త్ర పాండిత్యం, సంగీతం, రాజనీతి తెలిసినవాడు. హంసను విడిచిపెట్టడం ద్వారా దయాళువు. సత్యనిష్ఠుడు, కృతజ్ఞుడు. ప్రేమలో ఉన్నప్పుడు సున్నితుడు, స్వయంవరంలో ధర్మసంకటంలో దేవతల సందేశం చెప్పాలా? దమయంతి ప్రేమను గౌరవించాలా? అనే కలి ప్రభావంతో జూదంలో ఓడిపోయినప్పుడు అతని అహంకారం, అశక్తత స్వల్పంగా కనిపిస్తాయి. భార్యను విడిచిపెట్టే సందర్భంలో తీవ్ర మనోసంఘర్షణ అనుభవిస్తాడు. కానీ ఇది అతని మానవీయతను చూపిస్తుంది. చివరకు కష్టాల ద్వారా పరిపక్వత చెంది, రాజ్యాన్ని తిరిగి పొందుతాడు.

**2.** దమయంతి పాత్రను చిత్రించే సమయంలో శ్రీహర్షుడు మరింత నైపుణ్యం చూపాడు. దమయంతి నైషధచరితంలో అత్యంత సమర్థవంతమైన, గొప్ప మనోబలం కలిగిన నాయిక.

*దేవః పతిర్విదుషి నైషధరాజగత్యా*

*నిర్ణీయతే న కిము న బ్రియతే భవత్యా ।*

*నాయం నలః ఖలు తవాతిమహానలాభో*

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:9(2), September 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

*యద్యేనముజ్ఝసి వరః కతరః పునస్తే ॥*

ఓ విదుషీ! దేవుడు (ఇంద్రాది) నీకు భర్తగా లభించినప్పటికీ, నైషధరాజు నలునివైపు మొగ్గు చూపుతున్నావు. ఇతడు నలుడు కాదని నీకు తెలిసినా వదిలేస్తే, నీకు మరొక మంచి వరుడు ఎవరు ఉంటాడు?

అసమాన సౌందర్యవతి, గుణాధారిత ప్రేమ కలిగినది (కేవలం రూపం చూసి ప్రేమించదు), ధృఢ నిశ్చయం, ఆత్మగౌరవం, ధైర్యం కలిగినది, విపత్కాలంలో కూడా ఆత్మస్థైర్యం కోల్పోనిది వంటి లక్షణాలను కొన్ని ప్రధాన సన్నివేశాల ద్వారా మనం గ్రహించవచ్చు. ముఖ్యంగా: స్వయంవరంలో ఐదుగురు నలులు కనిపించినప్పుడు కూడా తన ప్రేమను, వివేకాన్ని కాపాడుకుంది. నలుడు విడిచిపెట్టిన తర్వాత ఏకాకిగా అడవిలో కష్టాలు పడుతూ కూడా ధైర్యం చెదరనివ్వలేదు. ఛేది రాజ్యంలో ఉండి, తన భర్తను వెతకడానికి రెండవ స్వయంవరం ప్రకటించి, చాకచక్యంగా నలుని గుర్తించడం. ఇది ఆమె బుద్ధికుశలతకు నిదర్శనం. పరీక్షల ద్వారా బాహుకుని (నలుని) నిజరూపాన్ని బయటపెట్టడం ఆమె చాతుర్యాన్ని చూపడం వంటివి ఉదాహరణీయాలు. దమయంతి కేవలం సుందరి మాత్రమే కాక గొప్ప ధీరవనితగా, నిష్ఠాపరురాలు, ఆత్మవిశ్వాసం కలిగిన నాయికగా. శ్రీహర్షుడు తీర్చిదిద్దాడు.

### 5.1. ఇంద్రాది దేవతలు (ఇంద్రుడు, అగ్ని, వరుణుడు, యముడు):

ఈ నలుగురు దేవతలు కథలో అద్భుత రసాన్ని, ధర్మసంకటాన్నిసృష్టిస్తారు. ఈ పాత్రలను సృష్టించడంలో హర్షకవి కథకు గొప్ప మలుపును తిప్పాడు. వీరు దమయంతి అందం విని మోహపడతారు. ఇది దేవతల లక్షణం కాదు. కానీ  నలుని ద్వారా దమయంతికి సందేశం పంపుతారు. నలునికి ధర్మసంకటం కలుగజేస్తారు. స్వయంవరంలో నలుని రూపంలో వచ్చి దమయంతిని పరీక్షిస్తారు. చివరకు దమయంతి నిష్ఠను చూసి కరుణించి, తమ రూపాలను వెల్లడించి, నలుని వివాహానికి అంగీకరించారు.

ఇందులో శ్రీహర్షుడు దేవతలను కేవలం దైవిక శక్తులుగా కాకుండా, కామం, అహంకారం, కరుణ కలిగిన పాత్రలుగా చిత్రీకరించాడు. వారి ప్రవేశం కథకు నాటకీయతను, అద్భుత రసాన్ని తీసుకువచ్చింది.

### 5.2. కలి & ద్వాపరుడు:

#### కలి:

నైషధచరితంలో కలి కేవలం యుగపురుషుడు కాదు. అతను అరిషడ్వర్గాలు, అసూయ, ప్రతికారం, దుష్టశక్తి ఇలాంటి వాటికీ ప్రతీక. స్వయంవరంలో దమయంతి నలుని వరించడంతో కలి నలుని మీద కోపగిస్తాడు. అవకాశం చూసి నలుని మనస్సులో ప్రవేశించి, అతన్ని జూదంవైపు నడిపిస్తాడు. కలి ప్రభావం వల్లనే నలుని పతనం జరుగుతుంది. చివరకు నలుడు అక్షవిద్య నేర్చుకున్న తర్వాత కలి నిష్క్రమిస్తాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:9(2), September 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**ద్వాపరుడు:**

ఇతడు కలికి సహాయకుడిగా నడుస్తాడు. జూదంలో పుష్కరునికి సహాయం చేస్తాడు. కలి-ద్వాపరులు కలిసి నలుని జీవితంలో విపత్తును తీసుకువస్తారు. కలి-ద్వాపరులు కథలో అధర్మం, కర్మ ఫలం, మనోబలహీనతను సూచిస్తారు. వారి ద్వారా శ్రీహర్షుడు "మనిషి ఎంత గొప్పవాడైనా, మనోనిగ్రహం లేకపోతే పతనమవుతాడు" అనే తాత్త్విక సందేశాన్ని మనకు అందించాడు.

**5.3.హంస:** ఈ కథలో మరో ముఖ్య పాత్ర హంస.

*మదేకపుత్రా జననీ జరాతురా*

*నవప్రసూతిర్వరటా తపస్వినీ ।*

*గతిస్తయోరేష జనస్తమర్దయన్*

*అహో విధే త్వాం కరుణా రుణద్ధి నో ॥*

నా తల్లి ఒక్కడే కొడుకున్న ముసలి. నా భార్య ఇప్పుడే కొత్తగా ప్రసవించిన తపస్విని. మా ఇద్దరికీ ఈ హంసే ఏకైక ఆధారం. ఓ విధాతా! దయ చూపి నన్ను అంతం చేయకు అంటూ వర్ణించడంలో భావికథా స్పృశించాడు హర్షుడు. ఈ ఇద్దరు నలుడు దమయంతి నైషధచరితంలో హంస కేవలం ఒక పక్షి మాత్రమే కాదు. అది కథను ముందుకు నడిపించే కీలక మాధ్యమం, ప్రేమ దూత, సూక్ష్మబుద్ధి కలిగిన పాత్ర. శ్రీహర్షుడు హంసకు అసాధారణమైన ప్రాధాన్యం ఇచ్చాడు. మహాభారతంలో హంస పాత్ర చాలా సంక్షిప్తం. కాని నైషధచరితంలో శ్రీహర్షుడు దాన్ని విస్తరించి, అత్యంత సజీవంగా, మనోహరంగా చిత్రీకరించాడు. హంస బంగారు వర్ణంతో, అసాధారణ అందంతో కనిపిస్తుంది. నలుడు దాని అందానికి ముగ్ధుడై పట్టుకుంటాడు. హంస, నలుని గుణాలను దమయంతికి చేరవేస్తుంది, దమయంతి అందాన్ని నలునికి వివరిస్తుంది, ఇద్దరి మనస్సుల్లో పూర్వరాగాన్ని రేకెత్తిస్తుంది. ఇలా అనేక రీతులలో హంస లేకుండా నల-దమయంతుల ప్రేమ కథ ఇంత సహజంగా, కావ్యాత్మకంగా మొదలుకావడం కష్టం. నలుడు హంసను పట్టుకున్నా, దయతో విడిచిపెట్టడం ద్వారా అతనికరుణా గుణం స్పష్టమవుతుంది, కానీ అందుకు హంస వదనంలో కనిపించే అమాయకత్వం కూడా ఒక కారణం. హంస పాత్రలేకుండా అసలు ఈ కావ్యమే లేదు.

**హంస పాత్ర ప్రత్యేకత :**

- మానవీకరణ: హంసను పూర్తిగా మనిషిలాగా మాట్లాడేలా, ఆలోచించేలా చేశాడు. ఇది కావ్యానికి అద్భుత రసాన్ని తీసుకువస్తుంది.
- నిష్పక్షపాత దూత: తాను ఏ పక్షం వహించకుండా, ఇద్దరి గుణాలను నిజాయితీగా వర్ణిస్తుంది.
- కథా నడకకు కీలకం: హంస ప్రవేశం లేకపోతే పూర్వరాగం ఇంత సహజంగా, కావ్యోచితంగా ఏర్పడేది కాదు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:9(2), September 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

- రస పోషణ: హంస ద్వారా సున్నితంగా, అందంగా నిర్మితమైన శృంగార రసం కావ్యానికి ఆత్మ అనాలి.

శ్రీహర్షుడు హంసను కేవలం పక్షిగా కాకుండా, సున్నితమైన, నిజాయితీగల, వాక్చాతుర్యం కల ఒక దూతగా మలిచాడు. దీనివల్లనే నల-దమయంతుల ప్రేమకథ అత్యంత మధురంగా, కావ్యోచితంగా నిర్మితమైంది.

**5.4. పుష్కరుడు:**

ఇతడు నలుని సోదరుడు. నైషధచరితంలో అతను ప్రధాన పాత్ర కాకపోయినా, కథా మలుపులో, ముఖ్యంగా నలుని పతనంలో కీలక పాత్ర పోషిస్తాడు. అతని ద్వారానే నలుని రాజ్యాధికారం తొలగిపోయింది. మహాభారతంలోనూ, నైషధచరితంలోనూ పుష్కరుడు నలుని తమ్ముడిగానే కనిపిస్తాడు. శ్రీహర్షుడు అతని పాత్రను పెద్దగా విస్తరించలేదు. అయినా కథా నడకకు అతను అవసరమైన పాత్ర. ఈ పాత్రను సూక్ష్మంగా పరిశీలిస్తే; కలి నలుని మనస్సులో ప్రవేశించిన తర్వాత, నలుడు పుష్కరునితో జూదం ఆడతాడు. ద్వాపరుడు పుష్కరునికి సహాయం చేస్తాడు (అక్షాలను అతని అనుకూలంగా మార్చడం). నలుడు వరుసగా ఓడిపోయి రాజ్యం, సంపద, అన్నీ కోల్పోవడంతో పుష్కరుడు నిషధ రాజ్యాన్ని స్వాధీనం చేసుకుంటాడు. నలుడు అడవికి వెళ్లిన తర్వాత పుష్కరుడు అతడి రాజ్యాన్ని పాలిస్తాడు. అతని పాలన గురించి శ్రీహర్షుడు పెద్దగా వివరించలేదు. కథ దృష్టి నల-దమయంతుల వియోగం మీదే ఉంటుంది. నలుడు రూపం తిరిగి పొంది, ఋతుపర్ణుని వద్ద నుండి అక్షవిద్య నేర్చుకున్న తర్వాత, పుష్కరునితో మళ్లీ జూదం ఆడతాడు. ఈసారి నలుడు గెలిచి రాజ్యాన్ని తిరిగి పొందుతాడు. పుష్కరుడు ఓడిపోతాడు. నలుడు అతన్ని క్షమించి, కొంత భాగం ఇచ్చినట్లు కొన్ని సంప్రదాయాలు చెబుతాయి. ఇక్కడ మహాభారతంలో ఈ అంశం స్పష్టంగా ఉంది అన్న విషయం గుర్తుచేసుకోవాలి.

**5.5. కర్కోటకుడు:**

కర్కోటకుడు ఒక నాగరాజు. నలుని రూపమార్పు సన్నివేశంలో కీలక పాత్ర పోషిస్తాడు. నలుడు అడవిలో తిరుగుతుండగా, అగ్నిలో చిక్కుకున్న కర్కోటకుని చూసి రక్షిస్తాడు. కర్కోటకుడు కృతజ్ఞతగా నలునికి వరం ఇస్తాడు. మొదట అతని శరీరంపై విషాన్ని ప్రయోగించి, నలుని రూపాన్ని నలుపు వర్ణంలోనికి మార్చివేస్తాడు. తర్వాత నలుడు తన అసలు రూపం కావాలనుకున్నప్పుడు, కర్కోటకుడు చెప్పిన విధంగా విషాన్ని తొలగించుకుని పూర్వరూపం పొందుతాడు. నలుని జీవితంలో రూపమార్పుకు కారకుడు. దీనివల్ల నలుడు బాహుకుడిగా ఋతుపర్ణుని వద్ద చేరగలిగాడు. కథాపరంగా చూస్తే, కర్కోటకుడు "ఉపకారం చేసినవాడికి ప్రతి ఉపకారం చేయాలి" అనే ధర్మాన్ని సూచిస్తాడు. అదే సమయంలో నలుని కష్టాలను మరింత పెంచి, అతని పరిపక్వతకు దోహదం చేస్తాడు. కర్కోటకుడు సహాయక పాత్రైన, నలుని జీవిత మలుపులో అత్యంత ముఖ్యమైనవాడు. నలుడిలో రూప మార్పు చేయడం ద్వారా కథను ముందుకు నడిపిస్తాడు.

**5.6. ఋతుపర్ణుడు:**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:9(2), September 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

రుతుపర్ణుడు ఛేదిదేశపు రాజు. నలుడు బాహుకుడిగా మారిన తర్వాత ఇతని ఆస్థానంలో రథసారథిగా చేరతాడు. నలుడు బాహుకుడిగా పేరు మార్పుతో రుతుపర్ణుని వద్ద అశ్వసారథిగా పనిచేస్తాడు. దమయంతి రెండవ స్వయంవరం ప్రకటించినప్పుడు, రుతుపర్ణుడు అక్కడికి బయలుదేరతాడు. నలుడు అతని రథాన్ని నడిపిస్తాడు. మార్గమధ్యంలో నలుడు అసాధారణ అశ్వవిద్య చూపడంతో రుతుపర్ణుడు ఆశ్చర్యపడి, తనకు అశ్వవిద్య నేర్పమని కోరతాడు. బదులుగా రుతుపర్ణుడు నలునికి అక్షవిద్య (జూద విద్య / గణిత జ్ఞానం) నేర్పుతాడు. దీనితో నలుని మనస్సు నుండి కలి ప్రభావం తొలగడం ప్రారంభమవుతుంది. స్వయంవరం తర్వాత నలుని నిజరూపం వెల్లడైనప్పుడు, రుతుపర్ణుడు అతనికి సహాయం చేస్తాడు.

ఇతడు న్యాయబుద్ధి కలిగిన రాజు. విద్యా ప్రియుడు అనే విషయం అశ్వవిద్య, అక్షవిద్య పట్ల ఆసక్తి తో మనకు తెలుస్తుంది. నలుని పునరుత్థానానికి పరోక్షంగా సహాయం చేసినవాడు. కథలో అతను "ఉపకారి రాజు"గా నిలుస్తాడు. రుతుపర్ణుడు నలుని జీవితంలో మలుపు తెచ్చిన పాత్ర. అతని వద్ద నలుడు అక్షవిద్య నేర్చుకోవడం వల్లనే కలిని జయించి రాజ్యం తిరిగి పొందగలిగాడు.

### 5.7. భీముడు:

భీముడు విదర్భ దేశపు రాజు, దమయంతి తండ్రి. కుండినపురం ఇతని రాజధాని. ఇతడు తన కుమార్తె అయిన దమయంతికి స్వయంవరం ఏర్పాటు చేస్తాడు. కుమార్తె అందానికి, గుణాలకు తగిన వరుడు కావాలని భావించి స్వయంవరం నిర్వహిస్తాడు. స్వయంవరంలో దేవతలు వచ్చినప్పుడు కూడా అతను ధైర్యంగా నిర్వహణ చేస్తాడు. నల-దమయంతుల వివాహం తర్వాత ఇతడు కథలో పెద్దగా కనిపించడు. దమయంతి వియోగ దశలో ఛేది రాజ్యం నుండి తిరిగి వచ్చినప్పుడు, ఆమెను ఆదరించినట్లు సూచనలు ఉన్నాయి.

ధర్మిష్ఠుడైన రాజుగా కుమార్తె పట్ల ప్రేమ, గౌరవం కలిగిన తండ్రిగా స్వయంవరం నిర్వహించడం ద్వారా కథకు వైభవం తీసుకువచ్చిన అతి ముఖ్యమైన పాత్రగా మనకు ఆయా సన్నివేశాలలో కనిపిస్తాడు. కథలో ఎక్కువసేపు కనిపించకపోయినా, స్వయంవరం ఏర్పాటు ద్వారా నల-దమయంతుల కథను అధికారికంగా ప్రారంభించినవాడు కావడంతో ఇతని నిర్ణయం లేకపోతే కథ ఇంత వైభవంగా ముందుకు వెళ్ళేది కాదు, అని మనం తెలుసుకోవచ్చు..

## 6. రస విశ్లేషణ:

నైషధచరితం శృంగార రస ప్రధాన మహాకావ్యం. ఈ కావ్యాన్ని శ్రీహర్షుడు శృంగారరసపోషణతో అత్యంత పరిణతితో, సున్నితంగా, అలంకార భరితంగా నిర్మించాడు. అదే సమయంలో కరుణ, అద్భుత, వీర, హాస్య రసాలను కూడా సముచితంగా సమన్వయం చేశాడు.

### 1. ప్రధాన రసం – శృంగారం

శ్రీహర్షుడు ఈ కావ్యంలో శృంగారాన్ని కేవలం కామపరంగా కాకుండా గుణాధారిత ప్రేమగా మలచాడు. దమయంతి నలుని రూపం కంటే గుణాలకే తన మనస్సు అర్పించింది. అలంకారాలు, వర్ణనలు, మనోభావాలు అన్నీ శృంగారాన్ని పోషించేలా ఉన్నాయి. 1వ సర్గ నుంచి 9వ సర్గ వరకు శృంగారం ప్రభావం చూపింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:9(2), September 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**2. అనుబంధ రసాలు :**

**(ఎ) కరుణ రసం:**

ఇది శృంగారం తర్వాత అత్యంత బలమైన రసం. కథ ప్రారంభంలోనే ఉన్న విప్రలంభ శృంగారం ఇక్కడ కరుణ రసంలోకి మారిపోతుంది. దమయంతి వేదన అత్యంత లోతుగా, వర్ణించబడింది.

**(బి) అద్భుత రసం:**

హంస మానవభాషలో మాట్లాడటం, దేవతలు నలుని రూపంలో రావడం, స్వయంవరంలో ఐదుగురు నలులు కనిపించడం, కర్కోటకుని వల్ల నలుని రూపమార్పు, నలుని అశ్వవిద్య, అక్షవిద్య ఈ కథకు నాటకీయతను, ఆసక్తిని పెంచాయి. ఈ సందర్భాలలో శ్రీహర్షుడు అద్భుత రసాన్ని సహజంగా, అతిశయోక్తి లేకుండా నిర్వహించాడు.

**(సి) వీర రసం:**

నలుని పరాక్రమం, ధైర్యం, రాజ్యం తిరిగి పొందే సంకల్పం ద్వారా వీరరసపోషణ చోటుచేసుకుంది. జూదంలో ఓడిపోయినా, చివరకు పుష్కరునిపై గెలుపు సాధించడం అనేది వీర రసాన్ని పోషిస్తుంది. అయితే ఇది ప్రధాన రసం కాదు. కేవలం అనుబంధంగా వస్తుంది. శ్రీహర్షుడు శృంగారాన్నిఅంగి రసంగా ఉంచి, మిగిలిన రసాలను అంగ రసాలుగా సమన్వయం చేశాడు. ఈ విధంగా కావ్య నిర్మాణంలో వివిధ రసాలు ఒకదానితో ఒకటివిరుద్ధంగా కాకుండా, పోషించుకునేలా నిర్వహించబడ్డాయి. నైషధచరితం శృంగార రసానికి జీవంపోసిన కావ్యం. అయితే శ్రీహర్షుడు కేవలం శృంగారంతోనే ఆగిపోకుండా, కరుణం, అద్భుతం వంటి రసాలను సముచితంగా మేళవించి, కావ్యాన్ని రసపరంగా సమృద్ధిగా, సమతుల్యంగా తీర్చిదిద్దాడు. దీనివల్లనే నైషధచరితం మహాకావ్యాలలో ఒక ప్రత్యేక స్థానం పొందింది.

**7. అలంకారాలు & కావ్య శైలి:**

**శ్రీహర్షుని అలంకార ప్రయోగ వైచిత్రి :**

నైషధచరితం సంస్కృత మహాకావ్యాలలో అలంకార ప్రయోగానికి అత్యంత ప్రసిద్ధి చెందిన కావ్యం. శ్రీహర్షుడు అలంకారాలను కేవలం అలంకారాల కోసం వాడలేదు. అతని అలంకార ప్రయోగంలో వైచిత్రి, సాంద్రత, శ్లేష ప్రాధాన్యం, పాండిత్యం ఇవన్నీ కనిపిస్తాయి.

ప్రధానంగా వాడిన అలంకారాలలో శ్లేషాలంకారం (శ్రీహర్షుని ముద్రతో పేరెన్నిక కన్నది. నిజానికి నైషధచరితంలో అత్యంత ప్రసిద్ధి చెందినది శ్లేషం. ఒకే పదం లేదా వాక్యానికి రెండు లేదా అంతకంటే ఎక్కువ అర్థాలు వచ్చేలా ఈ అలంకారాన్ని శ్రీహర్షుడు నిర్మించాడు. కొన్ని శ్లోకాల్లో శ్లేషం వల్ల అర్థం గ్రహించడం సామాన్య పాఠకుడికి కష్టం. పండితులకు మాత్రమే అర్థమయ్యేలా ఉంటుంది. అలాగే ఉపమా రూపకాలలో, ఉపమను అత్యంత విస్తారంగా, సమృద్ధిగా వాడాడు. ఇక రూపకంలో వస్తువును మరొక వస్తువుగా పూర్తిగా భావించి వర్ణించాడు. నలుని గుణాలు, దమయంతి సౌందర్యం వర్ణనలో ఉపమా-రూపకాలు విరివిగా కనిపిస్తాయి. ఈ అలంకారాలతో పాటు అతిశయోక్తి తో నలుని గుణగణాలు, కీర్తి, ప్రతాపం వర్ణించేటప్పుడు అతిశయోక్తిని బాగా వాడాడు. నలుని కథ

విన్న తర్వాత అమృతం కూడా తక్కువ" అనే భావన అతిశయోక్తికి ఉదాహరణ. సాధారణ సత్యాలను, నీతి సూక్తులను అర్థాంతరన్యాసం ద్వారా సహజంగా శ్రీహర్షుడు తన కావ్యంలో చేర్చాడు. ఇవి కావ్యానికి తాత్త్విక లోతును ఇస్తాయి.

అలంకార సంకరం అనే ఒక ప్రత్యేకమైన విధానాన్ని శ్రీహర్షుడు పాటించాడు. అలంకార సంకరం అంటే ఒకే శ్లోకంలో ఉపమ, రూపకం, శ్లేష, అతిశయోక్తి ఇలా పలు అలంకారాలు కలిసి ఉండటం. ఇది అసాధారణ ప్రతిభ కలవారికే సాధ్యం. శ్రీహర్షుడు మాఘుని అలంకార సాంద్రతను, భారవి అర్థగాంభీర్యాన్ని మించి, శ్లేషంతో కూడిన పాండిత్య శైలిని స్థాపించాడు. శ్లేషాలంకారానికి పట్టం కట్టాడు. అలంకారాలను సాంద్రంగా, సంకీర్ణంగా వాడాడు. పాండిత్యాన్ని అలంకార రూపంలో ప్రదర్శించాడు. సహజత్వం కంటే వైచిత్రి, చమత్కారం, గాంభీర్యం వైపు మొగ్గు చూపాడు. దీనివల్ల నైషధచరితం "పండితాహ్లాదక కావ్యం"గా నిలిచింది. కాళిదాసు అలంకారాలు "అందం" అయితే, శ్రీహర్షుని అలంకారాలు "పాండిత్యపు వైభవం".

**8. నైషధం - విద్వ దౌషధమ్:**

నైషధచరితం సంస్కృత మహాకావ్యాలలో భాషా గాంభీర్యం, పాండిత్య సాంద్రతకు అత్యంత ప్రసిద్ధి చెందిన కావ్యం. శ్రీహర్షుని భాష కేవలం అందంగా ఉండటమే కాదు; అది పాండిత్యపు సముద్రం. శ్రీహర్షుని భాషను "పాండిత్య భాష" అని అంటారు. సామాన్య పాఠకుడికి కష్టం, పండితుడికి మాత్రమే సుఖం. అందుకే నైషధం - విద్వ దౌషధమ్ అంటారు.

శ్రీహర్షుడు వ్యాకరణంలో అసమాన పట్టు కలిగినవాడు. క్లిష్టమైన సమాసాలు, విభక్తి ప్రయోగాలు, ధాతు విశేషాలు అతని భాషలో సహజం. పదనిర్మాణంనంలోనే అతని పాండిత్యం కనిపిస్తుంది.

ముఖ్యంగా 17వ సర్గలో న్యాయ దర్శనం, అద్వైత వేదాంతం సంబంధిత పదాలు, వాదాలు విరివిగా ఉన్నాయి. తన తాత్త్విక గ్రంథం ఖండనఖండఖాద్యంలోని పాండిత్యాన్ని కావ్యంలోకి తీసుకువచ్చాడు. దీనివల్ల నైషధచరితం కేవలం కావ్యం కాకుండా జ్ఞాన కావ్యంగా కూడా నిలుస్తుంది. అలంకారాలను కేవలం వాడటమే కాదు, వాటిని అత్యంత సంకీర్ణంగా, సాంద్రంగా ప్రయోగించాడు. శ్లేషం అతని భాషా సౌందర్యానికి ముఖ్యమైన అంగం.

అనుప్రాస, యమకం, శ్లేషం వంటివి భాషకు సంగీతాత్మకతను, చమత్కారాన్ని ఇస్తాయి. పఠనం చేస్తున్నప్పుడు శబ్ద మాధుర్యం అనుభవానికి వస్తుంది. సామాన్యంగా క్లిష్ట భాష అందం తగ్గిస్తుందని భావిస్తారు. కాని శ్రీహర్షుని విషయంలో క్లిష్టతే సౌందర్యంగా మారింది. పండితులు దీన్ని "పాండిత్య సౌందర్యం" అంటారు. శబ్దాలంకారాలు, అర్థాలంకారాలు రెండూ సమపాళ్లలో ఉంటాయి. ఒకటి మీదనే ఆధారపడడు.

నలుని గుణవర్ణన, దమయంతి సౌందర్యం, సభా వర్ణన, ప్రకృతి వర్ణన అన్నింటిలోనూ భాష అత్యంత సమృద్ధిగా, గంభీరంగా ఉంటుంది. కాళిదాసు భాష సులభం, సహజం. శ్రీహర్షుని భాష కష్టం, పాండిత్యపూర్ణం. ఇద్దరూ వేర్వేరు దిశల్లో సౌందర్యాన్ని సాధించారు. శ్రీహర్షుని భాషను "పండిత రంజకం" అని అంటారు. సామాన్యులకు దుర్లభం, పండితులకు పరమాహ్లాదకం. శ్రీహర్షుని భాష "అమృతం" కాదు; అది "రత్నాల సముద్రం". మునిగి తేలగలిగినవారికే దాని సౌందర్యం అనుభవానికి వస్తుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:9(2), September 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

శ్రీహర్ష నైషధచరితం ప్రధానంగా నల-దమయంతి ప్రేమకథను చెప్పే మహాకావ్యం. అయితే ఇందులో భారతీయ తత్త్వశాస్త్రాల (దర్శనాల) ప్రస్తావనలు కూడా విస్తృతంగా ఉన్నాయి. శ్రీహర్షుడు స్వయంగా అద్వైత వేదాంతి. ఆయన 'ఖండనఖండఖాద్యం' అనే గ్రంథంలో న్యాయ-వైశేషిక సిద్ధాంతాలను తీవ్రంగా ఖండించి అద్వైతాన్ని స్థాపించాడు. ఈ తాత్త్వికదృష్టి 'నైషధచరితం'లో కూడా ప్రతిఫలిస్తుంది.

కావ్యంలో తాత్త్విక అంశాలు క్రమబద్ధంగా కాకుండా, వివిధ సర్గలలో చెదురుమదురుగా, అలంకారాలుగా, ఉపమానాలుగా వచ్చాయి. సాహిత్య సౌందర్యాన్ని దెబ్బతీయకుండా, అవి కథాప్రవాహంలో సహజంగా కలిసిపోయాయి.

చార్వాక నుంచి వేదాంతం వరకు అనేక దర్శనాలు సాంఖ్య, యోగ, బౌద్ధ,జైన, న్యాయ-వైశేషిక, మీమాంసా, వేదాంత ప్రస్తావించబడ్డాయి. శ్రీహర్ష తన తాత్త్విక గ్రంథంలో న్యాయ నిర్వచనాలను (ప్రమాణాలు, పదార్థాలు మొదలైనవి) ఖండించినట్లే, కావ్యంలో కూడా వాటిని సూచనప్రాయంగా ప్రస్తావించి, వాటి పరిమితులను సూచించాడు.

మీమాంసా (పూర్వమీమాంసా) సిద్ధాంతాలు కావ్యంలో చర్చించబడ్డాయి. కర్మకాండ, వేదప్రామాణ్యం, ధర్మం, కర్మఫలాలు వంటి అంశాలు సందర్భోచితంగా వస్తాయి. అధ్యయనాల్లో మీమాంసా దర్శనానికి ప్రత్యేక అధ్యాయం కేటాయించబడింది. శ్రీహర్ష అద్వైత వేదాంతాన్ని ముఖ్యంగా  ఏకత్వం, బ్రహ్మ సత్యం, జగత్ మిథ్య  మొదలైన నిగూఢ విషయాలను స్పష్టంగా తెలిపాడు. ఈ తాత్త్విక అంశాలు కావ్య సౌందర్యాన్ని పెంచాయి, లోతైన అర్థాలను అందించాయి. ఇక కథలో ప్రస్తావించబడిన సామాజిక మరియు సాంస్కృతిక అంశాలను పరిశీలిస్తే శ్రీహర్ష నైషధచరితం ప్రధానంగా నల-దమయంతి ప్రేమకథను చెప్పినా, 12వ శతాబ్దపు భారతీయ సమాజం, రాజనీతి, వివాహ సంప్రదాయాలు, స్త్రీ స్థానం వంటి అంశాలను సూక్ష్మంగా తెలుపుతుంది. ఈ వాఖ్యానికి మహాభారతంలోని నలోపాఖ్యానం ఆధారం అయినా, శ్రీహర్షడు విస్తరించి, సామాజిక-సాంస్కృతిక వివరాలను గొప్పగా చిత్రీకరించాడు.

రాజనీతి శాస్త్రాన్ని నలుని రాజ్యపాలన ను వర్ణించిన విధం మనకు తెలుపుతుంది. నలుడు నిషధ రాజ్యాన్ని న్యాయంగా, ధర్మంగా పాలించే ఆదర్శ రాజుగా చిత్రీకరించబడ్డాడు. ఆయన గుణాలు ముఖ్యంగా పరాక్రమం, దానశీలత, కళల్లో నైపుణ్యం రాజధర్మానికి ప్రతీకలు. రాజుల సమావేశం మరియు రాజకీయ సంబంధాలు చక్కగా వర్ణించబడ్డాయి. దమయంతి స్వయంవరానికి వివిధ దేశాల రాజులు, దేవతలు వస్తారు. ఇది రాజ్యాల మధ్య వివాహ సంబంధాల ద్వారా రాజకీయ కూటాలు ఏర్పడే సంప్రదాయాన్ని చూపుతుంది. రాజులు తమ ప్రతిష్ఠ, శక్తి ప్రదర్శన కోసం స్వయంవరాలను నిర్వహించేవారు.

దైవిక జోక్యం మరియు రాజకీయ వ్యూహం అనేవి ఈ కావ్యంలో ప్రత్యేక సందర్భాలు. దేవతలు (ఇంద్రుడు, అగ్ని, యముడు, వరుణుడు) నల రూపంలో వచ్చి స్వయంవరంలో పాల్గొనడం, నలుడిని తమ దూతగా చేయడం వంటివి రాజకీయ చాతుర్యం, వ్యూహాలను సూచిస్తాయి. రాజుల మధ్య పోటీ, ఈర్ష్య వంటి అంశాలు కూడా కనిపిస్తాయి. కావ్యం 12వ శతాబ్దపు రాజుల కాలం నాటి రాజసభ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. ఇక వివిధ వివాహ సంప్రదాయాల వర్ణనలలో స్వయంవర విధానం ప్రత్యేకం. కావ్యంలో అత్యంత ప్రధానమైన సామాజిక అంశం. విదర్భ రాజు భీముడు తన కుమార్తె దమయంతికి స్వయంవరం ఏర్పాటు చేస్తాడు. అనేక రాజులు, దేవతలు హాజరవుతారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:9(2), September 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

స్వయంవరం అనేది క్షత్రియుల్లో ఒక విశేష వివాహ రూపం. ఇందులో వధువు తనకు నచ్చిన వరుడిని స్వయంగా ఎంచుకుంటుంది. ఈ పద్ధతి రాజకీయ కూటములకు, కుటుంబ ప్రతిష్ఠకు ఉపయోగపడేది. అయితే దమయంతి విషయంలో ఇది ఆమె స్వేచ్ఛను కూడా ప్రతిబింబించింది. వివాహ ఆచారాలలో, వివాహ వేడుకల్లో మాంగలిక కార్యాలు, స్త్రీల పాత్రల ద్వారా యువతులను సౌభాగ్యవతులుగా చేసే ఆచారాలు, వరపక్షం-వధుపక్షం సంబంధాలు వివరించబడ్డాయి. గాంధర్వ వివాహం లాంటి అంశాలు కూడా సూచనప్రాయంగా ఉన్నాయి. ఒక విధంగా గంధర్వవివాహ పద్ధతికి స్వయంవరం బింబప్రతిబింబరూపం.

హంస ద్వారా పరస్పర ప్రేమ పెరగడం, స్వయంవరంలో ఎంపిక–ఇవి వ్యక్తిగత ప్రేమను సామాజిక వివాహంతో కలిపే సంప్రదాయాన్ని చూపుతాయి. దమయంతి కేవలం సౌందర్యవతి కాదు. తెలివైన, నిశ్చయశక్తి గల, స్వతంత్ర మనస్సు గల స్త్రీగా చిత్రీకరించబడింది. నలుడిని చూడకుండానే ఆయన గుణాలను విని ప్రేమించడం. ఆమె స్వతంత్ర ఆలోచనావిధానానికి నిదర్శనం. స్వయంవరంలో దేవతలు నల రూపాలలో ఉన్నప్పటికీ, సరస్వతి సహాయంతో నిజమైన నలుడిని గుర్తించి ఎంచుకోవడం అనేది ఇది ఆమె బుద్ధి, నిబద్ధతను చూపుతుంది. దేవతల ప్రతిపాదనలను తిరస్కరించి మానవుడైన నలుడిని ఎంచుకోవడం–మానవ ప్రేమను దైవిక ఆకర్షణపై గెలిపించడం, లాగా మనం గ్రహించవచ్చు. స్త్రీ స్వాతంత్ర్యం: స్వయంవరం ద్వారా వధువుకు కొంత స్వేచ్ఛ ఇవ్వబడినా, అది పూర్తిగా పితృస్వామ్య లక్షణాలే ఎక్కువ. సామాజిక స్థానం: రాజకుమారి అయినందున ఆమెకు గౌరవం, స్వేచ్ఛ ఎక్కువ. సాధారణ స్త్రీల స్థానం గురించి పెద్దగా చర్చ లేదు, కానీ రాజసభ సంస్కృతిలో స్త్రీల పాత్రకు ఉన్న పరిమితి సఖీ జనం మాతృమూర్తుల వైకరుల వర్ణనలో స్పష్టంగా ఉంది.

12వ శతాబ్దపు రాజసమాజం, క్షత్రియ వివాహ సంప్రదాయాలు, స్త్రీ స్వేచ్ఛ-పరిమితుల మధ్య సమతుల్యాన్ని చూపుతుంది. స్వయంవరం రాజకీయ, వ్యక్తిగత ఎంపికల కలయికగా, దమయంతి అసాధారణ శక్తిసామర్థ్యాలు కల స్త్రీగా ప్రాధాన్యం పొందింది. సంస్కృత సాహిత్యంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన మహాకావ్యం. ఇది కేవలం ప్రేమకథ కాదు; సాహిత్యం, తత్త్వశాస్త్రం, సామాజిక సంస్కృతి కలయిక.

**9. సంస్కృత సాహిత్యంలో స్థానం:**

- పంచమహాకావ్యాల్లో ఒకటి: సంప్రదాయంగా ఇది పంచమహాకావ్యాలు (ఐదు గొప్ప మహాకావ్యాలు)లో చివరిదిగా పరిగణించబడుతుంది. మిగిలినవి:

- కాళిదాసు – రఘువంశం, కుమారసంభవం

- భారవి – కిరాతార్జునీయం

- మాఘుడు – శిశుపాలవధం

- శ్రీహర్షుడు – నైషధచరితం

- బృహత్త్రయిలో చివరిది: భారవి, మాఘుడు, శ్రీహర్షల మహాకావ్యాలను బృహత్త్రయి అంటారు. ఇది సంప్రదాయ మహాకావ్య యుగం యొక్క ముగింపు దశలో వచ్చిన మహాకావ్యంగా మనం గుర్తుంచుకోవాలి.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:9(2), September 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page

- విద్వదౌషధమ్: "నైషధం విద్వదౌషధమ్" అనే సామెత ప్రసిద్ధం. ఇది విద్వాంసులకు మందులాంటిది – కష్టం కానీ అత్యంత లాభదాయకం. భారతీయ పండితులు దీన్ని కాళిదాసు కృతుల కంటే ఎక్కువగా అధ్యయనం చేసేవారు. మల్లినాథ, నారాయణ వంటి వ్యాఖ్యాతలు దీనిపై విస్తృత వ్యాఖ్యానాలు రాశారు.
- ప్రత్యేకతలు: 22 సర్గలు, సుమారు 2827 శ్లోకాలు. స్వయంవరం ఐదు సర్గల్లో (X–XIV) విస్తరించడం, శృంగార రసం మరియు తత్వ శాస్త్రాల లోతైన కలయిక దీని ప్రత్యేకత. ఇది శాస్త్రకావ్యంగా కూడా పరిగణించబడుతుంది.

### 10. తరువాతి కవులపై ప్రభావం:

ఈ కావ్యం ద్వారా సంస్కృతంలో, శ్రీహర్షుడు కొత్త నమూనా సృష్టించాడు. తరువాత వచ్చిన అనేక మంది కవులు ఆయన మార్గాన్ని అనుసరించారు. ఉదాహరణకు:

*"కర్కోటకస్య నాగస్య దమయంత్యా నలస్యచ*

*ఋతుపర్ణస్య రాజస్య కీర్తనం కలినాశనం"*

అనే సుప్రసిద్ధ శ్లోకాన్ని మనం మరువరాదు.

### 11. ముగింపు:

నైషధచరితం సంస్కృత మహాకావ్య పరంపరలో చివరి గొప్ప కృతి. తరువాతి సంస్కృత, ప్రాంతీయ సాహిత్యంపై లోతైన ప్రభావం చూపింది. ఆధునిక కాలంలో కూడా అధ్యయనాలు, అనువాదాలు కొనసాగుతున్నాయి. ఇది "కవిత్వం మరియు జ్ఞానం" కలయికగా నిలుస్తోంది. నైషధచరితం శ్రీహర్ష మహాకవి యొక్క అమర కృతి. ఇది కేవలం నల-దమయంతి ప్రేమకథ మాత్రమే కాదు. సంస్కృత సాహిత్యంలో పంచమహాకావ్యాలులో చివరిదిగా, బృహత్త్రయిలో అంతిమ ముత్యంగా నిలిచిన ఈ కావ్యం సాహిత్యం, తత్త్వశాస్త్రం, సామాజిక సంస్కృతి యొక్క అపూర్వ సమ్మేళనం.

న్యాయ, వేదాంత, మీమాంసా తదితర దర్శనాల ప్రభావాలతో నిండి ఉంది. శ్రీహర్ష అద్వైత వేదాంతిని కావ్యంలో సహజంగా మేళవించి, దీన్ని "శాస్త్రకావ్యం"గా మార్చాడు.రాజనీతి, స్వయంవర విధానం, స్త్రీ పాత్ర (ముఖ్యంగా దమయంతి యొక్క స్వేచ్ఛ, బుద్ధి, నిబద్ధత) ద్వారా 12వ శతాబ్దపు సమాజాన్ని ప్రతిబింబిస్తుంది. కొందరు దీన్ని కాళిదాసు తర్వాతి స్థానంలో ఉంచగా, మరికొందరు కృత్రిమత, అతిశయోక్తి, కష్టతరం వంటి అంశాలను విమర్శించారు. అయినా "విద్వ దౌషధమ్"గా దీని గౌరవం ఎన్నడూ తగ్గలేదు. సంస్కృతంలోనే కాకుండా తెలుగు (శృంగార నైషధం), తమిళం, మలయాళం, హిందీ, బెంగాలీ సాహిత్యంపై లోతైన ప్రభావం చూపింది. ఆధునిక అధ్యయనాలు, అనువాదాలు దీని విలువను నిరంతరం నిలుపుతున్నాయి.

నైషధచరితం మహాకావ్య పరంపరలో ఒక మైలురాయి. ఇది కవిత్వం యొక్క సౌందర్యాన్ని, తత్త్వం యొక్క లోతును, సమాజం యొక్క వాస్తవాలను ఒకేసారి అందిస్తుంది. శ్రీహర్షుడు "కవికుల దృష్ట అధ్వపంథా" (ఇతర కవులు చూడని మార్గం)గా తనను తాను వర్ణించుకున్నట్లు, ఈ కావ్యం కొత్త దారులు తెరిచింది. ఇది నేటికీ సంస్కృత విద్యార్థులకు, పరిశోధకులకు, సాహిత్య ప్రేమికులకు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:9(2), September 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఒక గొప్ప ఆకర్షణగా, సవాలుగా, ఆనందంగా నిలుస్తోంది. నైషధం చదవడం అంటే కేవలం కథ చదవడం కాదు భారతీయ జ్ఞాన పరంపరలోకి ఒక లోతైన ప్రయాణం.

## ఆధార గ్రంథాలు:

1. శ్రీహర్షుడు, నైషధచరితం (మూల సంస్కృత గ్రంథం), వివిధ సంపాదకుల సంచికలు–మల్లినాథ వ్యాఖ్యతో కూడిన సంచికలు.
2. మల్లినాథ సూరి, నైషధచరిత వ్యాఖ్య (సంజీవనీ), చౌఖంబా సంస్కృత సిరీస్, వారణాసి.
3. కె. కె. హండికి (సంపా.), A History of Sanskrit Literature, Motilal Banarsidass, Delhi – మహాకావ్య పరంపర మరియు శ్రీహర్షుని స్థానం గురించి.
4. ఎ. కె. వార్డర్, Indian Kavya Literature (Vol. 5 & 6), Motilal Banarsidass – నైషధచరితం యొక్క సాహిత్య విశ్లేషణ మరియు అలంకార శైలి గురించి.
5. పి. వి. కాణే, History of Sanskrit Poetics, Motilal Banarsidass–అలంకార శాస్త్రం మరియు శ్రీహర్షుని శ్లేష ప్రయోగం గురించి సందర్భం.
6. శ్రీనాథ కవిసార్వభౌముడు. *శృంగార నైషధం* (తెలుగు అనువాదం). ఆంధ్ర సాహిత్య పరిషత్ ప్రచురణ.